# నా చూపులో ఐరోపా

(యాత్రా సాహిత్యం)







దూసి ధర్మారావు

# నా చూపులో ఐరోపా

(యాత్రా సాహిత్యం)

దూసి ధర్మారావు
విశ్రాంత తెలుగు ఆధ్యాపకులు

ప్రచురణ : రచయితవి

హక్కులు : రచయితవి

తేది : 14-9-20013

ప్రతులు : 500

ప్రాప్తిస్థానం : **దూసి ధర్మారావు**
ఎమ్.ఐ.జి. 230, ఎ.పి.హెచ్.డి. కాలనీ,
జిల్లా పరిషత్ ఎదురుగా, శ్రీకాకుళం-532001.
సెల్ : 9908101809, 08942-224568

ముద్రణ : జి.కె. ప్రింట్‌హౌస్ ప్రై.లి.
రెడ్డమ్ గార్డెన్స్, విశాఖపట్నం.

మూల్యం : రూ. 75/-

# ఇదీ వరస


1. సన్నాహం ........................................................ 1
2. మేఘాలలో తేలి – లండన్‌లో వాలి... ........................ 4
3. లండన్ ........................................................ 7
4. రాజసంతో కొన్ని రాజభవనాలు ........................ 8
5. ట్రఫాల్గర్ స్క్వేర్ – వీరునికి జోహారు ........................ 14
6. లండన్ నగర సాహిత్య వైభవం ........................ 15
7. షేక్స్పియర్ గ్లోబ్ థియేటరు – ఆయనకు పునర్జన్మే........................ 18
8. మేడమ్ టుసాడ్స్ – వాక్స్ మ్యూజియం ........................ 21
9. ది మాన్యుమెంటే........................................ 23
10. లండన్‌లో ఆత్మీయ స్పర్శ ........................ 25
11. స్వామి నారాయణ టెంపుల్ ........................ 26
12. ఇంగ్లీషు చానెల్ లాహిరిలో........................ 28
13. హరిత దేశం హాలెండు ........................ 32
14. ప్రపంచ సౌందర్య రాజధాని పారిస్ ........................ 38
15. పీసా – (లీనింగ్ టవర్) ఒరిగిన శిఖరం ........................ 42
16. ఫ్లారెన్స్ – ది క్రాడిల్ ఆఫ్ రినైజాన్స్ ........................ 42
17. ప్రాచీన నగరం – రోమ్ ........................ 44
18. ప్రణయ సామ్రాజ్యం వెన్నిస్ మహానగరం. ........................ 47
19. జర్మనీ........................................ 52
20. ప్రపంచలో అతి పెద్ద కోయిల గడియారం........................ 56
21. ప్రకృతి అందాల హరివిల్లు స్విట్జర్లాండు ........................ 59
22. యంగ్ ఫ్రా యూరప్ శిఖరరైలు కేంద్రం ........................ 60
23. టిట్లిస్ పై రివాల్వింగ్ గండోలాలు ........................ 63
24. గులాబీల గుబాళింపుతో రాజధాని బెర్న్........................ 66
25. విశ్వశాంతి నగరంలో మానవ శిఖరం........................ 69
26. ఏగిల్ రాజ్ భవనం ఎంత ప్రాచీనం! ........................ 72
27. రాతిదీవిపై రాచఠీవి షిలాన్‌కోట........................ 73
28. అనంతమైన సంస్కృతి బాజల్ ప్రత్యేకత ........................ 76
29. ప్రపంచ చిత్రకళా మహోత్సవం ........................ 77
30. వైరుధ్యాల్ని వరించిన మహానటుడు 'ఛార్లీ చాప్లిన్' ........................ 81
31. బాజల్ మ్యూజియంలు........................ 85
32. సంగీత ప్రియుల స్వర్గం – నాటక ప్రియుల రంగస్థలం........................ 91
33. నడిచి వెళ్లేవాడే రోడ్డు చక్రవర్తి ........................ 93
34. దైవలక్షణమైన మానవతా దృక్పథం........................ 94
35. కొన్ని పరిశీలనాంశాలు .. ........................ 95
36. థామస్‌కుక్ యాత్రా నిర్వహణ ప్రశంసనీయం ........................ 101

# ఒక్కమాట

వార్తకి వాతావరణం కలిపితే కథానిక అవుతుందని అంటారు. అంటే వార్త సాహిత్యంగా మారుతుందన్న మాట. అలాగే యాత్రని అనుభూతులతో మేళవిస్తే యాత్రాసాహిత్యం అవుతుందనుకోవచ్చు. సహితయోర్భావః సాహిత్యం కదా! ఈ అనుభూతే వైయక్తికమైన భావవైవిధ్యం. నువ్వు మళ్ళీ రామాయణం ఎందుకు రాస్తున్నావయ్యా అంటే విశ్వనాథ వారిచ్చిన జవాబు ఇదే. "నా అనుభూతి నాది కాబట్టి" అని.

పది యూరప్ దేశాల పర్యటనలో మనసులు కదిలించే మనోహర దృశ్యాలు. పరవశింపచేసే ప్రకృతి సౌందర్యం. పరవళ్లు తొక్కే పారవశ్యం. కళాహృదయాలు సృష్టించిన రస ప్రపంచ సాక్షాత్కార సమ్మోహనం.మేధస్సు అధిరోహించిన విజయ శిఖరాలు, ఊహాతీతమైన సాంస్కృతిక వైవిధ్యం, కళ్ళ ఎదుట కనిపించే అభ్యుదయాల ఆల్ప్స్ పర్వతాలు, ఏదో తెలియని తన్మయత్వం తాదాత్మ్యం.

ఆనందం కలిగినప్పుడు ఆహా! అనిపించింది. ఆశ్చర్యం కలిగితే అబ్బో అనుకున్నాను. రవంత బాధ అనిపిస్తే అయ్యో అనిపించింది. భయం వేస్తే అమ్మో అనాలనిపించింది. ఇలా ప్రతీ దృశ్యమూ ఏదో స్పందనకు ఆలంబనమైంది. ఆ స్పందనలకు అక్షరరూపమే ఈ చిన్న పుస్తకం. ప్రతీ దృశ్యం వెనకా మానవ ప్రయత్నం ఉంటుంది అదే చరిత్ర. ఆ నేపథ్యమే దృశ్యాలను పర్యాటకాలుగా మార్చి ఉంటుంది. ఆ విషయం రేఖామాత్రంగానైనా చర్చించే ప్రయత్నం ఆసక్తి కలిగిస్తుంది.

దూసి పూర్వ సాంస్కృతిక వైభవాన్ని పుస్తకంలోనే కాదు మా ఊళ్ళోనే ప్రదర్శన ఫలకం గా పెట్టదగిన మొదటిమాట వ్రాసి స్వయంగా వచ్చి నన్నాశీర్వదించిన పెద్దలు రావి కొండలరావుగారికీ యాత్ర సాహిత్య వైశిష్ట్యాన్ని నా రచనలో ఆపాదించి వెల్లువగా అప్యాయత కురిపించి నన్నభినందించిన గొల్లపూడి మారుతీరావుగారికీ నా చిన్న ప్రయత్నానికి స్పందించి ప్రజా స్పందన ద్వారా ఆవిష్కరించిన శ్రేయోబిలాషి సి.ఎస్.రావు ఐ.ఇ.యస్. వారికీ అన్నీ తానై నిర్వహించిన సాంస్కృతిక విభాగ కార్యదర్శి బాటా రామారావుగారికీ కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు సరిపోతాయా?

జానకీ రామయ్యగారూ, థామస్ కుక్ సంస్థా, తోటి యాత్రికులూ పుస్తకం సుందరంగా రావడానికి కారణమైన జి.కె. ప్రింటర్సు సిబ్బందీ ఇలా అందరూ  ఎందరో! ఈ ప్రయత్నం విజయవంతం కావడానికి సహకరించారు. అందరికీ కృతజ్ఞతలు.

కొత్త విషయం అనిపిస్తే చదవండి. తెలిసిందే అనుకుంటే మరోసారి జ్ఞాపకం చేసుకోండి. కొన్ని భాగాలైనా మీకు చదవాలనిపిస్తే నా ఈ చిన్న ప్రయత్నం సార్థకమైనట్టే! ధన్యుడ్ని.

మీ

ధర్మారావు

# సన్నాహం

ఓసారి ప్రసంగవశాత్తూ ప్రఖ్యాత రచయిత గొల్లపూడి మారుతీరావుగారు మా పిల్లల గురించి భోగట్టా చేస్తున్నప్పుడు చెప్పాను.

“మా అమ్మాయి స్విట్జర్లాండులో ఉంటున్నది. వాళ్లాయన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. మా అబ్బాయి గురించి మీకు తెలుసు కదా! విశాఖలోనే అడిషనల్ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీసు” అని.

మీరు ఓ సారైనా స్విట్జర్లాండు వెళ్లారా! అడిగారాయన
లేదు. ఎప్పుడూ అనుకోవడమే గాని సాధ్యపడలేదు. అన్నాను.
ఒక్కమాటు వెళ్ళిరండి! అన్నారు.
ఆయన విదేశీయాత్రలు చేసి అనుభవాలను గ్రంధస్థం చేసిన రచయిత.
అంత అవసరం అంటారా! అడిగాను.

ఆ దేశంలో రైల్వేస్టేషన్‌లో సాదాసీదా ఉద్యోగం చేసే చిరుద్యోగి ఓ దేశానికి ప్రధానమంత్రిలా ఉంటాడు. వెళ్ళిచూడండి అన్నారు. స్విట్జర్లాండు చూడాలనే కోరిక బలంగా నాటుకోవడానికి ఇలాంటి సందర్భాలు ఎన్నో ఉన్నా అందులో ఇదొక ఉదాహరణ మాత్రమే.

ఓ రోజు ఉదయం జానకీ రామయ్య గారికి పలకరింపుగా ఫోనుచేసాను. ఆయన బంధువు. అంతకన్నా ఎక్కువగా మిత్రుడు. ఆయన తన కుటుంబంతో అంటే ఇద్దరు చెల్లెళ్ళ కుటుంబాలనూ కలుపుకుని, అలా సరదాగా విదేశీ పర్యటన కోసం వెళుతున్నట్టూ ఆ ఏర్పాట్లలో ఉన్నట్టూ చెప్పారు.

మా దంపతులకి కూడా అంతబలంగా కాకపోయినా మనసులో ఓకోరిక మెదులుతూ ఉండేది. మా అమ్మాయి స్విట్జర్లాండు నుండి వచ్చినప్పుడు, ‘నాన్నా! అమ్మని తీసికొని ఓసారి అలా స్విట్జర్లాండు రాకూడదూ’ అన్నప్పుడూ, మారుతీరావుగారి లాంటి శ్రేయోభిలాషులు ప్రోత్సహిస్తున్నప్పుడూను.

అందరూ అంటున్నంత సులభంగా ఓసారి వెళ్లొచ్చేదామా అనుకున్నా ఆర్థికంగా నడ్డివిరిగేంత బరువుతో సాహసం చెయ్యలేక నసుగుతూ ఉండేవాళ్లం. అన్నిటికీ మించి తొలిసారి విదేశాలకు వెళ్లడమనే ఫోబియా (బెరుకు)తో ఆవిషయం ఎప్పుడూ ప్రాధాన్యతా క్రమంలో ముందుకి రాలేదు.

ఎలాగూ వెళుతున్న వాళ్ల వెంటబడితే మన బరువు బాధ్యతలు అన్నీ తెలిసిన వాళ్లే చూసుకుంటారు. మనం కడుపులో చల్ల కదలకుండా వాళ్ల వెంట విదేశాలకు వెళ్లివచ్చేయవచ్చన్న స్వార్థపుటాలోచనకి జానకీ రామయ్యగారి ఫోను బలంచేకూర్చింది.

ఆ మర్నాడే ఫోనుచేసి 'మీ విదేశీయాత్రా బృందంలో మమ్మల్ని నాలుగో జంటగా చేర్చుకోగలరా' అని అడిగాను. ఆయన తప్పకుండా అని కావాల్సిన డాక్యుమెంట్ల జాబితా ఫోనులోనే వివరించారు.

విశాఖపట్టణంలో సాగర్‌నగర్‌లో ఆయన కొత్తగా కట్టుకున్న సాగరమంత ఇంటికి నేనూ మా ఆవిడా వెళ్లి వివరాలు తెచ్చుకున్నాం. జానకీ రామయ్యగారు మా విదేశీ యాత్రా కావ్యానికి నాంది పలికి అందరికీ కలిపి ఆయన సొమ్ముతోనే అన్ని ఏర్పాట్లు చేసిన సహృదయ సార్వభౌముడు, సూత్రధారి. మేమూ లండన్ హోటళ్లకీ, థామస్‌కుక్ పాకేజీ టూర్‌కీ వివరాలివ్వడమేగాని కనీసం వీసాకైనా సరే ఒక్క పైసా ఇచ్చిన పాపానపోలేదు.ఆయన అడగాలేదు.

ఆకాశమంత పెద్ద ఇంట్లో అరసవల్లి పుణ్యక్షేత్రంలో పుట్టారు గాబట్టి ఆయన మనసూ అంత విశాలమైనదే. "అన్నపూర్ణకునుద్దియౌ" అతని గృహిణి జయమ్మగారు. వేంగినాటి బ్రాహ్మణశాఖలో అతి పెద్ద ఇంట్లో (బొంతాకృష్ణమూర్తి) పుట్టి జానకీ రామయ్యగారి జీవితాన్ని అన్ని సందర్భాలలోనూ సుసంపన్నం చేస్తున్న సహధర్మచారిణి. ఆయన కేంద్రప్రభుత్వ పర్యాటక శాఖలో ఉన్నతోద్యోగం చేసినప్పుడూ డెప్యుటేషను మీద జపానులో కొంతకాలం ఉద్యోగించినప్పుడూ, ఆయన ఉద్యోగ ధర్మం మీద విదేశయాత్రలు చెయ్యవలసి వచ్చినప్పుడూ ఆవిడ అడుగులో అడుగువేసి నడిచారు. ఆయన ఎదుగుతున్నప్పుడల్లా ఆవిడ కూడా ఎదుగుతూ సహృదయ పీఠం మీద కూర్చుని లోకాన్ని వీక్షిస్తూ, బంధుజనం అంతటికీ తోచినంత సాయం చేస్తూ పెద్దరికం నిలబెట్టుకుంటున్న పుణ్యస్త్రీ జయమ్మగారు.

మా బృందంలో పెద్దాయన వయసులోనూ అనుభవంలోనూ కూడా బందారు సూర్యనారాయణగారు. జంటిల్‌మెన్. వీరు జానకిరామయ్యగారికి బావగారు, అప్పచెల్లెలు భర్త. ఆమె కూడా హిందీ పండిట్ ఉద్యోగం చేసి లోకాన్ని కొంతలోకొంత అధ్యయనం చేసిన పెద్ద ముత్తైదువ. పెద్దఇంట్లో పుట్టిన పెద్దలక్షణాలతో అందరినీ కలుపుకునిపోయే విదుషీమణి. సోమిదేవమ్మగా అనేక ధర్మకార్యాలు చేసిన సహధర్మచారిణిగా సూర్యానారాయణగారికి అన్నింటా తోడునడుస్తున్న ఇల్లాలు. అయితే మా ఐరోపాయాత్రలో మాత్రం ఆయన అందరికంటే ముందు నడిస్తే ఆమె మాత్రం అన్నీ పరిశీలించుకుంటూ నెమ్మదిగా నడుస్తూ ఉండేవారు.

మాతో కలిసివస్తున్న మరో జంట మా మూర్తిగారిది. అతడు మాలో మంచి ఛాయాగ్రాహకుడు. అంటే ఫోటోగ్రాఫర్. న్యాయాన్ని వాదించడమే వృత్తిగా కలవాడు. సవ్యంగా ఉన్నదాన్ని వెంటనే సమర్థించి అపసవ్యంగా కనిపించిన దాన్ని ముఖం మీదే ఖండించే స్వభావం ఆయనది. అది కోర్టులో ఒంటబట్టిన అలవాటు అయి ఉంటుంది. వారి సతీమణి జానకి రామయ్యగారికి చిన్న చెల్లెలు. మంచితనం అనేమాటకి పర్యాయపదం లాగా మాతోనడుస్తూ, మధ్యమధ్య వ్యాఖ్యలతో అందరినీ ఎంటర్‌టెయిన్ చేస్తూ గలగలానవ్వుతూ నవ్విస్తూ మూర్తిగారికి సరిజోడీగా ఆయన్ని గబగబానడిపిస్తూ ప్రతీ విషయమూ తెలుసుకోవాలనే కుతూహలంతో పెద్దింట్లో పుట్టి పెద్దిల్లే మెట్టి అందరికీ ముందునడిచి నడిపించే చిన్నముత్తైదువ.

పై మూడు జంటలతో కలిసి వాళ్లసాయంతో విదేశాలు తిరిగేం అనిపించుకుని మా అమ్మాయి కుటుంబాన్ని పలకరించి వాళ్లతోపాటు ఓ నెల స్విట్జర్లాండులో ఉండి వద్దామని బయలుదేరిన జంటమాది.

ఏదో అనుకోకుండా దానంతట అదే వచ్చి పడ్డ ఉపాధ్యాయ వృత్తితోనే తృప్తిగా బతుకుతూ ఆ ఉద్యోగాన్నే అలా అలా పెంచుకుంటూ లెక్చరరుగా ప్రిన్సిపాల్‌గా సాత్వికోద్యోగం చేసి, పిల్లలు వాళ్లంతట వాళ్లు కృషిచేసి ప్రయోజకులై పెద్ద బతుకులు బతుకుతూ ఉంటే, అదంతా మా ప్రయోజకత్వమే అని లోకం మెచ్చుకుంటుంనప్పుడు నిజమేమిటో తెలుసు గాబట్టి లోలోపలే మురిసిపోతూ, విశ్రాంతజీవితంలో పక్కవాళ్లకి తోచినంత సాయం చేయాలనే సహజమైన సదుద్దేశంతో, ఔరసంగా వచ్చిన సాంస్కృతిరంగ అభిమానాన్నీ సాహిత్య అభినివేశాన్నీ ఒదులుకోలేక ఎందుకూ పనికిరాని సందడి చేస్తున్న వాడ్ని నేను.

మరీ సొంతం గురించి ఎప్పుడూ ఆలోచించకుండా ఉత్తుత్తి హైరానా పడి పోవడం ఇష్టంలేని మా ఆవిడ భోళామాటల్ని చెవి పెట్టకుండా, ఆమెను కూడా నా ఆలోచనల ప్రభావంతో సముదాయిస్తూ, ఆమెలోని ప్రతిభని గుర్తించి, గాయనిగా ఆకాశవాణికి పరిచయం చేసి, నేను రాసిన పాటలు ఆవిడ రేడియోలో పాడుతూంటే విని ఇద్దరమూ పరస్పరం ఆనందించుకుంటూ అభినందియకుంటూ, జీవితాన్ని పాటగా గడిపేయాలనే ఆలోచనతో, ఏ బాధ్యతలూ లేని అనేకంటే ఏ బాధ్యతలూ మీదవేసుకోని తేలికపాటి బతుకు బ్రతికేస్తున్న వాళ్లం.

ఇలా మా నాలుగు జంటలూ ఒకటై మే 12వ తా॥ విశాఖలో రైలు బండెక్కి ఢిల్లీలో 15వ తేదీన విమానం ఎక్కి లండన్ వెళ్లడానికి బయలుదేరాం. అలా థామస్‌కుక్ పాకేజీ టూర్‌లో లండన్, హలెండు,ఫ్రాన్స్, ఇటలీ, వాటికన్‌సిటీ ఆస్ట్రియా,

జర్మనీ స్విట్జర్లాండులు చూసివద్దామని రైలు బండెక్కిన వాళ్లం.

రైలెందుకయ్యా ఎక్కడం అని చాలామంది అడిగినట్టే మీరూ అడగొచ్చు. కటక్‌లో ఉన్న మూర్తీ, జయా దంపతులను కలుపుకుని ఢిల్లీ వెళిపోదామనీ, ఢిల్లీలో ఉన్న సూర్యనారాయణ దంపతులు ఎలాగా అక్కడే కలిసిపోతారు కాబట్టి అందరమూ ఢిల్లీలో విమానం ఎక్కాలని ఏర్పాటు జరిగింది.

విశాఖపట్నం నుండి కటక్ వరకు కొంతకష్టాల రైలుబండే గాని, కటక్ నుండి ఢిల్లీ వెళుతున్న రాజధాని రైలు విమాన ప్రయాణానికి ఉపోద్ఘాతంలా సాగింది. అడుగడుగునా ఏవో తినుబండారాలు ఉచితంగా తెచ్చి ఇస్తూనే ఉన్నారు, కేటరింగ్ సర్వీసువాళ్లు. కాఫీలు టీలు అన్నీ పెళ్లివారి ఏర్పాట్లలా ఉన్నాయి. బండి కూడా కొత్తగా ప్రత్యేకంగా ఉంది. అందరమూ ప్రయాణానికి నాంది పలికే ఉత్సాహంతోనే ఉన్నందున అనేక విషయాలు ముచ్చటించుకుంటూ ముచ్చటగా ప్రయాణించాం. మూర్తిగారి అమ్మాయికి సెప్టెంబరులో పెళ్ళి ఏర్పాట్ల విషయమై ప్రస్తావనతో నాంది శుభోదర్కంగా ప్రారంభమైంది.

మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతానిగా మంచికావ్యం ఉండాలని పెద్దలంటారు. మా విదేశీ పర్యటన కావ్యం కూడా పెళ్లి మాటలతో మంగళాదీనిగా ప్రారంభం కావడం ఆద్యంతమూ శుభప్రదమైంది.

## మేఘాలలో తేలి - లండన్‌లో వాలి...

ఢిల్లీలో బయలుదేరిన మా విమానం హెల్సింకీ మీదుగా సాయంత్రం వేళకి లండన్ చేరుకుంది. విమానం అద్దాలలోంచి మేఘాలు కమ్మిన లండన్ వీధుల్ని చూస్తూ వినోదిస్తూ కిందకుదిగాం. లండన్‌లో దిగి విమానాశ్రయం బయటకొస్తుంటే కొంత ఉత్కంఠ. కొంత ఉత్సాహం. మరికొంత కుతూహలం. మొత్తం మీద టెన్షన్. 15రోజుల యూరప్‌దేశాల పర్యటనకు ఇది నాంది కాబట్టి పర్యటన ఎలా సాగుతుందో అనే ఆందోళనకీ ఇదే నాంది.

ఎరైవల్స్ లోంచి బయటపడగానే మా నాలుగేళ్ళ మనుమరాలు సరయూ తులిప్ పూవుల బొకే పట్టుకుని నవ్వుతూ ఎదురొచ్చింది. మా అమ్మాయి ప్రసన్న వాళ్ల అమ్మని పలకరిస్తూ నాచేతిలోని లగేజి ట్రాలీ అందుకుంది. మధు మా అల్లుడు దూరంగా నిలబడి ఫోటో తీస్తున్నాడు. ఏడేళ్ల మనవడు శశాంక శ్రీకాకుళంలో కనిపించవలసిన అమ్మమ్మా తాత లండన్‌లో కనిపించేసరికి కొంత ఆనందమూ

కొంత ఆశ్చర్యమూ కలిసిన చిన్న నవ్వునవ్వుతూ పక్కనే నిలబడ్డాడు. మాలో ఉత్కంఠ, ఒక్కసారి మాయమై ఏ విశాఖలోనో శ్రీకాకుళంలోనో కాలుపెట్టినట్టనిపించింది.

స్విట్జర్లాండులో రెండేళ్లుగా ఉంటున్న మా అమ్మాయి అల్లుడూ పిల్లలూ మమ్మల్ని రిసీవ్ చేసుకునేందుకు లండన్‌లో కనిపించినందువలన ఈ నేటివిటీ ఫీలింగ్. పలకరింపులూ పరిచయాలూ పూర్తయ్యాక మా జానకిరామయ్యగారు లండన్‌లో మా అందరికోసం ముందే ఏర్పాటు చేసిన బస వై.యం.సి.ఎ. ఇండియన్ స్టూడెంట్ హాస్టల్స్‌కి అందరినీ ఎలా చేరవెయ్యాలా అనే ప్రయత్నంలో పడ్డారు. లగేజి చాలా ఎక్కువగా ఉంది. టాక్సీ మాట్లాడదామా అన్నాడు మధు. ఎందుకు ఎవరి లగేజి వారు హేండిల్ చేస్తారు. ట్యూబురైలులో వెళిపోదాం అన్నారు జానకి రామయ్యగారు. ఇండియాలోనే కొంత డబ్బు యూరోలలోకి మార్చి తెచ్చుకున్నాం. వాటిని పౌండులలోకి మార్చే కౌంటరు దగ్గరకు వెళ్లి ఆ ప్రయత్నంలో పడ్డాం. మా టిక్కెట్లు మధు తీస్తున్నాడు.

ట్యూబురైలు గురించి ఎవరికీ పెద్ద అవగాహన లేకపోయినా ఎస్కలేటర్ల మీదుగా సొరంగమార్గాలలోకి లగేజితో సహాదిగిపోయాం. హీత్రో టెర్మినల్ స్టేషను నుండి మేం దిగాల్సిన వార్న్‌స్ట్రీట్ రైలు స్టేషన్‌కు బయలుదేరాం.అయితే మధ్యలో మరో స్టేషనులో దిగి రైలు మారవలసి వచ్చింది. కొన్ని దగ్గర్ల ఎస్కలేటర్ సదుపాయం లేక మధ్యమధ్య ఇరుకుమెట్లపై లగేజీలు పట్టుకుని ఎక్కి ఆయాసపడవలసివచ్చింది. మమ్మల్ని మెట్లదారిలో దాటి చాలా వేగంగా పరుగులాంటి నడకతో కొందరు యువకులు వెళుతున్నారు. ఆ యూరప్ యువకులు మా లగేజీలు పట్టుకుని గబగబామెట్ల మీదుగా ఎక్కి ఆ మీద పెట్టేసి మాకు సాయంచేస్తూ వెనక్కి తిరిగిచూడకుండా మళ్లీ వేగంగా జనంలో కలిసిపోవడం మాకు ఆశ్చర్యం కలిగించింది. ఈ యూరప్ దేశాల ప్రజలు పక్కవాడికి స్వచ్ఛందంగా సహాయం చెయ్యాలనే సదుద్దేశం గల స్వభావం కలవారని మాకు మొదటి సారిగా అనుభవంలోకి వచ్చింది.

మబ్బు దట్టమై చిన్న చినుకుపట్టింది. మండువేసవి లోంచి లండన్ చేరిన మాకు చలి తొలిసారిగా బావుందనిపించింది. సరిగ్గా సా॥ 8గం॥కి వైయంసిఎ చేరుకున్నాం. అది యంగ్‌మన్స్ క్రిస్టియన్ ఎసోసియేషన్ వారి విద్యార్థుల హాస్టలు. "భోజనాలు 8గం॥తో ముగిస్తాం. తలుపులు మూసేస్తాం' లగేజిలు ఆ పక్కరూమ్‌లో పెట్టిముందు అందరూ భోజనాలు చెయ్యండి" అన్నారు. మధ్యాహ్నం విమానంలో అలవాటులేని రొట్టెముక్కల భోజనంతో అందరికీ ఆకలి నకనకలాడుతున్నది. చక్కటి అన్నం సాంబారు కూర రుచికరంగా తగిలాయి. అందరమూ వెచ్చగా భోజనాలు చేసి కేటాయించిన రూంలలో సెటిల్ అయ్యాం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2295**

* * *